సిర్పూర్(టీ): మండలకేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దహెగాం: ఇట్యాలలో ప్రచారం నిర్వహిస్తున్న కోనేరు వంశీ, బీఆర్ఎస్ నాయకులు

గ్రామాల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం


బెజ్జూర్: మండలంలోని కుకుడలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిర్పూర్(టీ), నవంబర్ 7 : మండలకేంద్రంలోని పాత ట్లగూడ, షేక్ అహ్మద్ గూడ కాలనీలలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటా తిరుగుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని, అదేవిధంగా సిర్పూర్(టీ) ఎమ్మెల్యేగా మరోసారి కోనేరు కోనప్పను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కీజర్‌హుస్సేన్, తోట మహేశ్, ఈర్ల సత్యనారాయణ, సుహేల్ అహ్మద్, బోమ్మన శ్రీనివాస్, ప్రసాద్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

• మరోసారి ఆశ్వీరదించండి

దహెగాం, నవంబర్7: మరోసారి ఎమ్మెల్యే కోనేరు కోనప్పను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే తనయుడు కోనేరు వంశీ కోరారు. మంగళవారం మండలంలోని ఇట్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రచారానికి వెళ్లిన ఆయనను గ్రామస్తులు డప్పుచప్పుల్లలు, పూలదండలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వశాక మురారి, రత్నం మధూకర్, ఎంపీటీసీ గజ్జల జయలక్ష్మి, నాయకులు గజ్జల సురేశ్ తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

బెజ్జూర్, నవంబర్ 7 : మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం సిర్పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్పను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తూ గడప గడపకూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. తెలంగాణలో కేసిఆర్ ప్రవేశ పెట్టి సంక్షేమ పథకాలతో గత పదేళ్లుగా జరిగిని అభివృద్ధితో పాటు మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తే జరుగబోయే అభివృద్ధి గురించి ఓటర్లకు నాయకులు వివరించారు.

కౌటాల : చలో హైదరాబాద్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చలో హైదరాబాద్ కరపత్రాల విడుదల

కౌటాల, నవంబర్7: ఎమ్మార్పీఎస్ చలో హైదరాబాద్ కరపత్రాలను మండ ల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్ పిట్టల సత్యనారాయణ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ నెల 11 హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు జిల్లాలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నాయకు లు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క శంకర్, నక్క పెద్ద శంకర్, గొడిసెల అశోక్, నీలయ్య, వెంకటి, సునీల్, వెంకయ్య, తార, పార్వతి తదితరులు ఉన్నారు.

10న ఇంద్రవెల్లికి ప్రకాశ్ అంబేద్కర్

జైనూర్ నవంబర్ 7: ఈ నెల 10న ఇంద్రవెల్లిలో నిర్వహించే గిరిజనేతరుల సభను విజయవంతం చేయాలని మండల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ నాయకులు ఒక ప్రకటనలో కోరారు. ఇంద్రవెల్లిలో నిర్వహించే గిరిజనేతరుల సభకు గిరిజనేతరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసోసియేషన్ నాయకులతో కలిసి గోడప్రతులను ఆవిష్కరించారు. బీఆర్ అంబేద్కర్ మనవడు న్యాయవాది ప్రకాశ్ అంబేద్కర్ ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీమ్ ఆర్మీ దత్తా పరత్వాగ్, కాంబ్లె అశోక్, అదిలాబాద్ జిల్లా గిరిజనేతరుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగోరావ్ ఝూడే పాల్గొన్నారు.

బెజ్జూర్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

క్యాన్సర్‌పై అవగాహన

బెజ్జూర్, నవంబర్ 7 : అంతర్జాతీయ కాన్సర్ డే సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన వీధులగుండా సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్యాన్సర్ సోకడానికి గల కారణాలు, వ్యాధి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లు తదితర వాటి గురించి ప్రజలకు వివరించారు. పలు రకాల క్యాన్సర్ ద్వారా మనుషులు వ్యాధి బారిన పడి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వ్యాధి లక్షణాలు కనిపించగానే దవాఖానల్లో వైద్యులను సంప్రదించాలన్నారు. తగిన వైద్యం అందించి నయం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. వ్యాధి సోకడానికి ముఖ్య దురాలవాటు పొగాకుఅలవాటును మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌టీ దిలీప్ కుమా ర్, స్టాఫ్ నర్సులు చామంతి, అనందిత, ఫార్మాసిస్టు ఆయేషా తబస్సూం, ఏఎన్ఎం స్వరూప సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, నవంబర్ 7: కుమ్రం భీం జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కాగజ్‌నగర్ మండలంలోని అంకుశపూర్ గ్రామంలో కిరాణ షాపులో తనిఖీ చేయగా జేశ్వాల్ మీనా కిరాణషాపులో 14 క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని, షాపు యజమానిపై కేసు నమోదు చేశారని ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ స్వాతి, సిబ్బంది కుమార్, మండెల్, మంజుల, రవి పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయండి

రెబ్బెన, నవంబర్ 7: హైదరాబాద్ లో ఈనెల 11న జరిగే మాదిగ ఉపకులాల విశ్వరూపం మహాసభను విజయవంతం చేయాలని బేడ బుడగ జంగాల రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పస్తం పోశం, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లింగంపల్లి ప్రభాకర్‌లు పిలుపునిచ్చారు. మండలంలోని గోలేటి గ్రామంలో మంగళవారం బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు పరిశీలన

- నేడు సీఎం రాక
- ఎస్పీఎం క్రీడా మైదానంలో ఏర్పాట్లు

ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

కాగజ్‌నగర్, నవంబర్ 6: కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మంగళవారం పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం ప్రజా ఆశీర్వాద సభకు హాజరవుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సిర్పూర్ నియోజకవర్గం ప్రజలు ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ యన వెంట మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వివి ప్రసాద్, నాయకులు వనమాల రాము పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, నవంబర్ 6: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర పట్టణంలో నిర్వహించనున్న సీఎం ప్రజా ఆశీర్వాద సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బుధవారం వస్తున్నట్లు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మంగళవారం తెలిపారు. సభకు హాజరు అవుతున్నా నేపథ్యంలో ఎస్పీఎం క్రీడా మైదానంలో అన్ని విధాల ఏర్పాట్లు చేశారు. ఎస్పీఎం క్రీడా మైదానంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండ పెద్ద ఎత్తున టెంట్లు, ఇతరాత్ర వసతులు కల్పించారు. సభ విజయవంతం చేయడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప, ప్రజా ప్రతినిధులు నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి దాదాపుగా 50 వేల మంది తరలించడానికి కసరత్తు చేస్తున్నారు. సుమారు 20 వేల ద్విచక్ర వాహనాలు, ఆటోలు, టాటాఎస్, బొలేరో, కార్లు మొత్తం 1500 వాహనాల్లో జనాలను తరలించడానికి ఏర్పాట్లు చేశారు.

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీఎం క్రీడా మైదానంలో సీఎం ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు పూర్తి

• సీఎం సభను విజయవంతం చేయాలి

కౌటాల, నవంబర్ 7: కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీఎంక్రీడా మైదానంలో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను ప్రజలంతా విజవంతం చేయాలని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కౌటాల, చింతలమానెపల్లి మండలాల ముఖ్య కార్యకర్తలతో మాట్లాడారు.సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి ప్రజలు భారీగా తరలి రావాలన్నారు. సిర్పూర్ నియోజకవర్గం ఒకటో నంబర్ విజయాన్ని ముఖ్యమంత్రికి మనమంతా బహుమతిగా ఇవ్వాలని, దానికోసం నా కుటుంబం అయిన నియోజకవర్గ ప్రజలంతా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోనప్ప కోరారు.